కందెన

KANDENA
MONTHLY
Editor - Publisher : Dr. CHEVVA VENKATA REDDY

To,

25-03-2020

Sri I. Sandhya

Madam,

Sub : Kandena - Intimation of acceptanced of your article - Regarding.

We are immensely pleased to inform you that your research article 'Kasikhandam-Gunanidhi' is accepted for publication in the April 2020 issue.

On publication of the same, ae printed copy will reach you soon, as well as an e-copy for your reference.

Hope, this publication boosts your spirit to write more research based art icles in future.

Thanking you,

Dr. Chevva Venkat Reddy
Editor-Publisher

* This being electronically generated letter, does not require signature

H. No. 1-7-138/5, Reesalagadda, Zamisthanpur, Hyderabad - 500 020
Ph: 98486 45986 email : editor.kandena@gmail.com, Chevvavr@gmail.com

Scanned with CamScanner

NATIONAL INSTITUTE OF SCIENCE COMMUNICATION
AND INFORMATION RESOURCES
(Council of Scientific and Industrial Research)
14, Satsang Vihar Marg, New Delhi 110 067

S. B. Burde,
Head, National Science Library, ISSN
Phone: 91-11-26863759
E-Mail: issn.india@niscair.res.in

No. NSL/ISSN/INF/2017/557 Dated: November 27, 2017

Kandena,
1-7-138/5, Risalagadda, Zamistanpur,
Hyderabad – 50002 (Telangana)

Dear Sir/Madam,
महोदय/महोदया,

We are happy to inform you that the following serial(s) published by you has/have been registered and assigned ISSN(s) [Print].

हमें आपको यह सूचित करते हुए प्रसन्नता हो रही है कि निम्नलिखित प्रकाशन पंजीकृत कर लिए गये है एवं **ऑनलाइन** आई.एस.एस.एन. आबंटित कर दिये गये हैं।

ISSN 2457-046X Kandena

It is mandatory that the ISSN must be printed on every issue preferably at the right-hand top corner of the cover page.
प्रकाशन की प्रत्येक प्रति के कवर पेज के दाहिनें ओर के ऊपरी सिरे पर आई.एस.एस.एन. छपा होना अनिवार्य है।

We will be responsible for monitoring the use of ISSN(s) assigned to Indian Serials and for supplying up-to-date data of the same to the International Centre for ISSN, Paris. For this purpose, we request you to send us the forthcoming issue of your serial on complimentary basis.

भारतीय राष्ट्रीय केंद्र की जिम्मेदारी होगी कि वह भारतीय पत्रिकाओं को आबंटित आई.एस.एस.एन. की जांच करेगा एवं अद्यतन डाटा की जानकारी इंटरनेशनल सेंटर फॉर आई.एस.एस.एन. पेरिस को भेजेंगे। अतः आपसे अनुरोध है कि इस कार्य हेतु प्रकाशन की एक प्रति आई.एस.एस.एन. प्रिंट करके सम्मानार्थ भेंट हमें भेजें।

Kindly note that assigning the ISSN does not amount to approving the journal or its contents by National Science Library/CSIR-NISCAIR. In future, the names and/or logos of NISCAIR, CSIR should not be mentioned on the journal or the journal website.
कृपया ध्यान दें कि आवंटित किया जा रहा आई.एस.एस.एन. राष्ट्रीय विज्ञान पुस्तकालय/सी.एस.आई.आर.-निस्केयर द्वारा किसी भी जर्नल/पत्रिका या इसकी विषय- वस्तु को अनुमोदित करने का द्योतक नहीं है। भविष्य में पत्रिका या पत्रिका की वेबसाइट पर निस्केयर या सी.एस.आई.आर. का नाम अथवा प्रतीक चिन्ह नहीं दर्शाया जाये।

We solicit your cooperation in this regard.
आपके सहयोग के लिए हम आभारी रहेगें।

Yours sincerely,

For Head
ISSN National Centre of India

Scanned with CamScanner

# కాశీఖండం-గుణనిధి

ఐ. సంధ్య

శ్రీనాథుని పేరు చెప్పగానే ఒక విలాస పురుషుడు, ఒక భోగపరాయణుడు, రాజసం ఉట్టిపడే రూపంతో కనబడతాడు. జనజీవనంతో చెయ్యి కలిపిన చైతన్యమూర్తి స్ఫురిస్తాడు. బహుశ దీనికి కారణం శ్రీనాథుని పేర ప్రసిద్ధికెక్కిన చాటువులూ, క్రీడాభిరామం, పలనాటి వీర చరిత్ర రచనలూ కావచ్చు, నాటి రెడ్డి రాజులతో శ్రీనాథుని చెలిమి, పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారి పదవి మరికొంత కారణం కావచ్చు. పోతనతో బంధుత్వం కలిపి ప్రచారంలోకి వచ్చిన కథలు సరేసరి. అన్నీ కలిసి శ్రీనాథుడికి ఒక రూపం ఇచ్చాయి. అది తెలుగు ప్రజల హృదయాల్లో స్థిరపడిపోయింది.

కాశీఖండం అవతారికలో శ్రీనాథుడు చెప్పుకున్న "చిన్నారి పొన్నారి చిఱుత కూకటినాడు రచియించితి మరుత్త రాట్చరిత్ర..." పద్యం ప్రకారం శ్రీనాథుడు పుట్టుకవి అనిపిస్తాడు. కవిగా పుట్టి, కవిగా జీవించి కవిగానే గిట్టినవాడు. యావజ్జీవితం కవితా సృష్టి చేసినవాడు. మరుత్తరాట్చరిత్ర, శాలివాహన సప్తశతి ఇతని తొలి రచనలు. ఇవి ఇంతవరకూ దొరకలేదు. శృంగారనైషధం, భీమేశ్వరపురాణం,కాశీఖండం, ఇవేకాక హరవిలాసం, శివరాత్రి మాహాత్మ్యం కూడా శ్రీనాథుడి రచనలే. పలనాటి వీరచరిత్రలో కల్లు ప్రతిష్ఠ బాలచంద్రుని యుద్ధం అనే భాగాలను శ్రీనాథుడు రచించాడంటారు. అలాగే క్రీడాభిరామం వల్లభరాయని రచనమే అయినా శ్రీనాథుడి చెయ్యి ఉంది అంటారు. ఇవి ఏడూ లభిస్తున్న రచనలు.

ధనంజయ విజయం, నందనందన చరిత్ర, పల్లభాభ్యుదయం అనేవి కూడా శ్రీనాథుడి రచనలుగా చెబుతున్నారు. కానీ అవి ఇంతవరకూ అలభ్యం. ఇతడి మరొక రచన పండితారాధ్య చరిత్ర. అదీ దొరకలేదు.

వక్రత, కాఠిన్యం, సరసత అనేవి తన కవితా గుణాలుగా శ్రీనాథుడు పేర్కొన్నాడు. అలంకారికులు వక్రత సౌందర్య పర్యాయ పదంగా ప్రకటించారు. శబ్ద వక్రత, అర్థ వక్రత అని ప్రధానంగా రెండు విధాలు. శబ్ద సౌందర్యం, అర్థ సౌందర్యం ఉంటాయని. శ్రీనాథుని కావ్యాలు శివపారమ్య స్థాపకాలనీ, ఆహ్లాదకరత్వం ప్రధాన లక్షణమనీ పండితుల అభిప్రాయం. సరసత్వం అన్నింటికీ పైది. పతాక, రసపహితత్వం"రస ప్రసిద్ధ ధారాధుని" అని శ్రీనాథుని ప్రసిద్ధి. ఏది చెప్పినా రసమహితంగా చెబుతాడు. రసోచితమైన కాఠిన్యం, రసోచితమైన వక్రత ఉంటాయని. తెలుగు సాహిత్యంలో క్షేత్రమాహాత్మ్య కావ్యశాఖకు భీమఖండ, కాశీఖండాలతో శ్రీకారం చుట్టినవాడు శ్రీనాథుడు.

తెలుగు పద్యాన్ని తీర్చి దిద్దడమెలాగో శ్రీనాథుడు మొదలుపెట్టాడని చెప్పవచ్చును. లేదా నాచన సోమనాథునితో మొదలై,శ్రీనాథునియందు విరబూసి పెద్దనాదులయందు వెల్లివిరిసిందని చెప్పవచ్చును.

ఈ క్షోణిన్నినుఁ బోలు సత్కవులు లేరీ నేటి కాలంబునన్
ద్రాక్షారామ చళుక్య భీమవర గంధర్వాప్సరో భామినీ
వక్షోజద్వయ గంధసార ఘుసృణ ద్వైరాజ్య భారంబు న
ధ్యక్షించున్ గవి సార్వభౌమ! భవదీయ ప్రౌఢసాహిత్యముల్

కాశీఖండము కృతి స్వీకరించిన వీరభద్రారెడ్డి శ్రీనాథుని గురించి ఇలా అన్నాడని శ్రీనాథుడు అవతారికలో వ్రాసుకున్నాడు.

పద్యం పట్టుపుటేనుగులా నడిచింది. ఇటువంటి పద్యాలు ఒకటి రెండు సార్లు గట్టిగా పైకి చదివితే కంఠస్థమైతే, ఆ భాషా సౌందర్యం, పదాల కూర్పులోని అందం అవగతం అవుతాయి. అర్థాలు తెలిస్తే భాషా జ్ఞానం కుదురుతుంది. పద్యం చదవాలనే ఆసక్తి కలుగుతుంది.

ధరియింపనేర్చిరి దర్భ వెట్టెడు వ్రేళ్ళ
    లీల మాణిక్యాంగుళీయకములు
కల్పింప నేర్చిరి గంగమట్టియ మీద
    కస్తూరికా పుండ్రకములు నొసల
సవరింప నేర్చిరి జన్నిదంబుల మ్రోల
    దార హారములు ముత్యాలసరులు
చెరువంగ నేర్చిరి శిఖల నెన్నడుములఁ
    గమ్మని క్రొత్త చెంగల్వ విరులు
ధామముల వెండిపైడియుఁ దడఁబడంగ
బ్రాహ్మణోత్తములగ్రహారముల యందు
వేమభూపాలుడనుజన్ము వీరభద్రు
ధాత్రి నేలింప గౌతమీ తటమునందు

గోదావరీ తీరాన ఉన్న వేమారెడ్డి సోదరుడైన వీరభద్రారెడ్డి రాజ్యంలో బ్రాహ్మణులు ఒకప్పుడు దర్భలుపెట్టుకున్న వేళ్ళకు ఇప్పుడు రత్న-మాణిక్యపు ఉంగరాలు (అంగుళీయకములు) ధరించడం నేర్చుకున్నారు. నొసట పెట్టుకొనే గంగమట్టి మీద ఇప్పుడు కస్తూరికా తిలకములు పూసుకుంటున్నారు. జంధ్యాలతో పాటు ముత్యాలహారాలు ధరిస్తున్నారు. వారి స్త్రీలు కొప్పులలో కమ్మని సువాసనలు వెదజల్లే పూలమాలలు. ధరిస్తున్నారు. బంగారం వెండి సొమ్ముల అలంకారాలతో రాజులిచ్చిన అగ్రహారాల్లో భోగాలను అనుభవిస్తున్నారు.

ఆ బ్రాహ్మణులు తమ కర్మలు చేసుకుంటూనే ఉన్నారు. కానీ రాజకృప వల్ల భోగాలను అనుభవిస్తున్నారు. ఆ రాజు బ్రాహ్మణ కర్మల్ని పోషించాడు, గొప్పదాత, వైదిక ధర్మాసక్తి కలవాడు మొదలైన భావాలు ఈ పద్యంలో ధ్వనించి, పద్యం ఆహ్లాదకరంగా ఉంది. పాఠకుడికి ఆహ్లాదం కలగాలంటే ధ్వని ఉండితీరాలి. ఆ ధ్వని సామాన్యంగా ఉక్తివైచిత్రిచేత లభిస్తుంది. శ్రీనాథుని రచనలో ఉక్తివైచిత్రి మెండుగా ఉంది.



Scanned with CamScanner

గుణనిధి భ్రష్టు పట్టిపోయాడని తండ్రికి తెలియదు. ఆయనకి తెలియకుండా తల్లి కొడుకుని కాసింది. పదహారో ఏడు వచ్చాక గృహసూత్రాల్లో చెప్పిన ప్రకారం గుణనిధికి వివాహం జరిపించారు. గుణనిధిలో ఏమీ మార్పు రాలేదు. తల్లిమాత్రం ప్రతిదినమూ చెవిలో ఇల్లు కట్టుకుని ఉపదేశం చెస్తూనే ఉంది. సుతుడికి నయానా భయానా నీతిబోధ చేసింది. కొడుకులకి నాన్నమీద అభిమానం ఉన్నా లేకపోయినా అమ్మ మీద తప్పకుండా ఉంటుంది. అందుకని "మీ నాన్నకి తెలిస్తే ముందు నన్ను చంపుతారురా నాయనా" అని తనమీద వేసుకుని కొంతకాలం ఉపదేశాలు చేసింది. ప్రయోజనం లేకపోయింది. అప్పుడు అభిజాత్యాన్ని - వంశ గౌరవాన్ని తెలియజెప్పి పౌరుషపడేట్టు చేద్దామని ఇలా చెప్పిచూసింది.

సచ్ఛ్రోత్రియులు ననూచానులు సోమ పీ
 థులు నైన కులము పెద్దల దలంచి
రాజమాన్యుడు సత్కృతుడు వినిర్మలా
 చారవంతుడునైన జనకు దలచి
భాగ్యసంపద బుణ్యపతిదేవతలలోన
 నెన్నంగ దగియెడు నన్ను దలచి
వేదశాస్త్ర పురాణ విద్యానిరూఢులై
 వాసికెక్కిన తోడివారి దలచి
చెడ్డయింటి చెడారమై శివుని కరుణ
నివ్వటిలు నిర్వదేనేండ్ల నిన్ను దలచి
పదియునార్వత్సరంబుల భార్య దలచి
గోరతనములు మానురా ! కొడుకు గుణ్ణి !!

ఇప్పుడు నీ ప్రాణానికి మరొక ప్రాణం జతపడింది. పదారు వసంతాల పడుచు వయసులో ఉంది నీ భార్య. బంగారపు బొమ్మ. దాని ముఖం చూసయినా ఇక నీ చెడు నడతలు (గోరతనములు) మానుకోరా!

అఖిల కల్యాణ గుణగణాయత్త యత్త
మామ యౌదార్య తేజః క్షమామహితుడు
మాతలుండు యశోమహిమాతులుండు
తనయ ! యేలయ్య కైకోవు వినయ బుద్ధి

నీకు పిల్లనిచ్చిన అత్తగారా సకల సద్గుణ సమన్విత. నీ మామగారా ఔదార్యానికీ, తేజస్సుకీ, ఓర్పుకీ పెట్టింది పేరు. నీ మేనమామ (మాతలుడు) యశోమహితుల్లో సాటిలేనివాడు. నువ్వేమిటి ఇలా తయారయ్యావు? వినయబుద్ధి అలవరుచుకోరా నాన్నా!

ఒకనాడు యజ్ఞదీక్షితుడు ఎక్కడికో వెళుతూ ఒక వ్యక్తి వేలికి పెట్టుకున్న ఉంగరం చూశాడు. ఆ వ్యక్తి ఒక జూదరి. దీక్షితులవారు ఆ ఉంగరం తన ఆభరణమేనని గుర్తుపట్టాడు. అటువంటి ఉంగరం ఆ పట్టణంలో ఇంకెవ్వరికీ లేదు. అదొక్కటే. ఒక పర్వదినాన రాజుగారు ఈయనకి దానం ఇచ్చారు.

"అబ్బాయీ, నీకా ఉంగరం ఎక్కడినుంచి వచ్చింది? ఉన్నదున్నట్టు చెప్పు (ఉన్నరూపు). అబద్ధం చెప్పావో నిన్ను రాజుగారి ఎదుట నిలబెడతా. నిన్ను శిక్షింపచేస్తా" నని బెదిరించాడు. అప్పుడు ఆ జూదరి "అయ్యా నీ కుమారుడు ఇంట్లో వస్తువులన్నీ తాకట్టుపెట్టుకుంటూ జూదరియై తిరుగుతున్నాడు", అని ఇంకా ఇలా అన్నాడు:

అక్షధూర్తులలోన నీయనుగుఁ గొడుకు
దొరయునంతటి యక్షధూర్తుండు లేడు
క్షితి తలంబున యాగ దీక్షితులలోనఁ
గీర్తి నీ యట్టి యాగదీక్షితుడు లేడు

అయ్యా, ఈ భూమ్మీద జూదగాళ్ళలో నీ ప్రియపుత్రుడికి సాటివచ్చే జూదగాడు యాగదీక్షితులలో కీర్తి గడించిన నీవంటి యాగదీక్షితుడు లేడు. నీ అంతటివాడవు నువ్వయితే నీ కొడుకంతటివాడు నీ కొడుకు. ఎవరి రంగంలో వారు అద్వితీయులు!

దీక్షితులుగారు లజ్జావమానాలతో, క్రోధంతో ఇంటికి తిరిగి వచ్చాడు. ఆయనకంతా అర్థమైపోయింది. కొడుకు దారుణంగా చెడిపోయాడు. ఆ సంగతి పుత్రవాత్సల్యంతో తన ఇల్లాలు తనకి తెలియకుండా ఇన్నాళ్ళూ దాచిపెట్టింది అని గ్రహించాడు. భార్యని పిలిచి -

అంగోద్వర్తన వేళ నీవు దరహాసాంకూరముల్ లోచనా
పాంగప్రాంతములందిగుర్పనొకసయ్యాటంబుఁగల్పించి నా
యంగుళ్యాభరణంబుఁ బుచ్చుకొనవా యా యుంగరంబిప్పు
సింగారింపని చేతఁ బావకునకున్ జేయన్ హవిర్దానమున్

ఒకనాడు నువ్వు నాకు తలంటుకోసం నలుగుపెడుతూ, చిరునవ్వులు మొలకలు కనుకొనల్లో చిగురింపజేస్తూ ఒక సయ్యాటం కల్పించి, నా ఉంగరం తీసుకున్నావు కదా! గుర్తుందా! ఆ ఉంగరం ఇప్పుడు కావాలి. అది సింగారించుకోని చేతితో ఇవేళ నేను అగ్నిహోత్రుడికి హవిర్దానం చెయ్యను.

ఆ ఉంగరం ఇంట్లో లేదని ఆయనకీ తెలుసు. ఆవిడ ఏదో సమాధానం చెప్పింది. ఈయనకి ఆగ్రహావేశాలు మిన్నుముట్టాయి.

ఏడ బోయెనొ కదా మేడలో మంజిష్ఠి
 పెనుబండువునరైన బెట్ట జాల
దాకట్టు వడెనె ఇంతకు వైశ్యగృహమున
 కనక కర్కరిల భృంగారుకంబు
పట్టు సూత్రమయంబు పసిడి యొడ్డాణ మే
 యిగురుబోడి కటీర మెక్కెనొక్కొ!
శశికాంత పీఠికాస్తంభలీలా రత్న
 సాలభంజిక యెందు సాగె నొక్కొ
యెచట నున్నది యొకొ రత్నఖచితమైన
హంస తూలికాడోలా విహార తల్ప
మోచముట్టుగ నీవు నీ యొంటి కొడుకు
బాడు చేసితి గృహము నిర్భాగ్యురాల !

ఇంట్లోంచి ఇంకా ఏయే విలువైన వస్తువులు మాయమైపోయుంటాయో ఏకరువు పెడుతున్నాడు.

అన్నివిధాలా భ్రష్టుడైన గుణనిధి కాంపిల్యనగరం వదిలిపెట్టి ఎటో వెళ్ళాడు. గమ్యంలేని ప్రయాణం. తిరిగి తిరిగి ఒక నగరం చేరుకున్నాడు. ఆ వేళ శివరాత్రి. ఒక భక్తుడు ఆ నగరంలో ఒక ఉద్యానవనంలో ఉన్న శివాలయంలో జాగరణచేస్తున్నాడు. తెల్లవార్లూ మెలకువగా ఉండి నాలుగుజాములకీ నాలుగుసార్లు



Scanned with CamScanner

ఉపాహారాలు నైవేద్యం పెట్టాలనే నియమంతో భక్తి విశ్వాస తత్పరంతో వ్రతం చేపట్టాడు.

మరిచి ధూళీ పాళి పరిచితంబులు మాణి
బంధాశ్మ లవణ పాణింధములు
బహుళ సిద్ధార్థ జంబాల సారంబులు
పటురామఠామోద బావితములు
తింత్రిణీక రసోపదేశ దూర్ధురములు
జంబీర నీరాభి చుంబితములు
హైయంగవీన ధారాభిషిక్తంబులు
లలిత కస్తుంబరూల్లంఘితములు
శాకపాక రసావళీ సౌష్టవములు
భక్ష్యభోజ్య లేహ్యంబులు పానకములు
మున్నుగాఁ గల యోగిరంబులు సమృద్ధి
వెలయగొని వచ్చె నొండొండ విధములను

ఆ శివభక్తుడు తెచ్చిన నైవేద్యాలను వర్ణిస్తున్న పద్యమిది.

మిరియాలపొడి చల్లినవి కొన్నీ, సైంధవలవణం వేసి తయారు చేసినవి కొన్నీ, ఆవపెట్టి వండినవి కొన్నీ, ఇంగువతో ఘుమఘుమలాడుతున్నవి కొన్నీ, చింతపండుపులుసుతో చేసినవి కొన్నీ, నిమ్మరసంతో చేసినవి కొన్నీ, తాజా నేతిలో మునిగితేలుతున్నవి కొన్నీ, లేత కొత్తిమీరతో పరిమళిస్తున్నవి కొన్నీ, శాకంగా ఉన్నపుడూ పాకంగా రసంగా మారినపుడూ సౌష్టవం కోల్పోని భక్ష్యాలూ, భోజ్యాలూ, లేహ్యాలూ, పానకాలూ ఈ మొదలైన వివిధ ఆహారలను సమృద్ధిగా ఒక్కటొక్కటే ఇంటినుంచి ఆలయానికి తీసుకువచ్చాడు ఆ భక్తుడు.

ఆదారినపోతున్నగుణనిధికి ఈ వంటకాలఘుమఘుమలు గాలి వాటాన సోకాయి. అసలే ఆకలిమీదున్నాడేమో అవి తినాలనే కోరిక కలిగింది. ఆ ఆలయానికి వచ్చాడు. ద్వారభాగంలో కూర్చున్నాడు. భక్తుల జాగారం కోసం నృత్తగీత వాద్యాలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి గడిచింది. అలాగే చూస్తూ తానూ జాగారం చేసాడు. క్రమక్రమంగా భక్తులంతా మగతనిద్రలోకి జారుకున్నారు. గుణనిధి ఆ నైవేద్యాలు అపహరించడానికి సన్నద్ధుడయ్యాడు. మెల్లిగా గర్భాలయంలో ప్రవేశించాడు. లోపల ప్రమిదలో చిన్నదీపం. లోపల పళ్ళేలలో రకరకాల పదార్థాలు కనిపిస్తున్నాయి. సరిగ్గా ఆ సమయానికి గర్భాలయంలోని ప్రమిదలో వత్తి కాలిపోయి దీపం కొండెక్కే దశకి వచ్చింది. పదార్థాలను సరిగ్గా చూసే ఉద్దేశ్యంతో గుణనిధి ఆ దీపకళికను ఎగసనద్రోసాడు. ప్రమిదలో నెయ్యి నింపాడు. తన వస్త్రంనుంచి ఒక ముక్క చింపాడు. దాన్ని చేత్తోనే నలిపి వత్తిగా చేసాడు. నేతిలో తడిపాడు. మలగిపోతున్న ఆ దీపంతో అగ్నిని ఆ వత్తి చివరి భాగానికి అంటించాడు. అక్షరాలా దీపారాధన చేసినట్లయింది.

ఆ తరవాత కొన్ని పదార్థాలు కలిగిన ఒక పాత్రని తీసుకుని గర్భాలయంనుంచి బయలుదేరాడు. దురదృష్టవశాతూ అతని కాలు అక్కడ మాగన్నుగా పడుకున్న భక్తులలో ఒకడి శరీరానికి తగిలింది. వాడు ఉలిక్కిపడి లేచాడు. దొంగ, దొంగ అని అరిచాడు. అంతే అందరూ లేచారు. గుణనిధి భయపడిపోయాడు. అయినా అన్నపాత్ర వదలలేదు. అది పుచ్చుకుని ఆలయం వెలుపలికి పారిపోయాడు. పారిపోతున్న గుణనిధిని తలారులు తరిమి తరిమి ఇక అందక బాణాలు వేసారు. అవి తగిలి గుణనిధి మరణించాడు.

అతన్ని తీసుకువెళ్ళడానికి యమభటులు వచ్చారు. అదే సమానికి శివకింకరులు కూడా వచ్చారు. శివకింకరులు యమభటులకి శివధర్మ సూక్ష్మాలను వివరిస్తూ, ఇలా చెప్పారు.

అశన మబ్బకయున్న నైనను శివరాత్రి
యొరంత ప్రొద్దును నుపవసించె
నోగిరంబు హరింప నొన పెట్టుకొనియైన
వేగునంతకు జేసె జాగరంబు
పాత్రావలోకనోపాయంబునకు నైన
వెలయించె దీపంబు వెలుగుబాఱ
జూడ నొల్లకయైన జూచె నీశ్వరు మౌళి
పరులు చేసిన యట్టి ప్రసవపూజ
జచ్చె విధి మూడియైనను జంద్ర ధరుని
నగరి మోసాల బెంద్రోవ నట్టనడుమ
సూక్ష్మదృష్టి విచారించి చూచినప్పు
డింతకంటెను ధర్మంబు లెవ్వి గలవు!?

తినడానికి అన్నం దొరకకపోవడంవల్లనైతేనేమి గాక గుణనిధి శివరాత్రి నాడు పగలూ రేయీ ఉపవాసం ఉన్నాడు. ఆహారాన్ని అపహరించడం కోసమైతేనేమి గాక, గుడిలో తెల్లవారేదాకా (వేగునంతకు) పొంచి ఉండి (ఒనపెట్టుకుని) జాగారం చేసాడు. అహార పదార్థాలున్న పాత్రల్ని చూడటం కోసమైతేనేమి గాక, వత్తివేసి శివుని ముందు దీపం వెలిగించాడు. దర్శనం చేసుకుందామనుకోకపోయినా ఏదో కారణంగా శివరాత్రినాడు శివాలయానికి వెళ్ళాడు. శివుని శిరస్సుమీద భక్తులు చేసిన పుష్పాల పూజను చూసాడు. చావు మూడినందువల్లనే అయినా శివాలయం ముఖశాల దగ్గర (మొగసాల) ప్రధానమార్గం నట్టనడుమ ప్రాణాలు వదిలాడు. సూక్ష్మదృష్టితో ఆలోచించి చూస్తే ఇంతకంటే శివభక్తి - శివధర్మాలూ ఏమిటి చెప్పండి?

గుణనిధి శివరాత్రినాడు ఉపవాసం ఉన్నట్లయింది. జాగరణ చేసినట్లయింది. దీపం పెట్టినట్లయింది. పుష్పాభిషేకం దర్శించినట్లయింది. ఇంతకంటే మహా పుణ్యం ఏముంది? తెలియక చేసినా వేరే దృష్టితో చేసినా పాపం పాపమే, పుణ్యం పుణ్యమే. ఇది శివుడి మాహాత్మ్యం. శివరాత్రి మాహాత్మ్యం. శివక్షేత్ర మాహాత్మ్యం.

శివభటులు గుణనిధిని దివ్యవిమానంలో ఎక్కించుకొని శివలోకానికి తీసుకువెళ్ళి శివుడి సన్నిధిలో నిలిపారు. శివరాత్రినాడు దీపారాధన మొదలైన పుణ్యకార్యాలకి అనురూప ఫలంగా పరమశివుడు గుణనిధికి వరమిచ్చాడు. కళింగరాజైన అరిందమునికి తనయుడుగా జన్మించమని పంపించాడు. ఆ జన్మలో గుణనిధిపేరు దముడు. కళింగానికి రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు.

దముడు మహాశివభక్తుడై తన రాజ్యమంతటా అన్ని శివాలయాల్లో నిత్య శివపూజలు, దీపారాధనలూ జరిపించాడు. ఆ పుణ్యఫలంగా మరుసటి జన్మలో కుబేరుడిగా జన్మించాడు.